


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 20 చీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 26 - అక్టోబర్ - 2025

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం.. రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!




రాజస్థాన్‌లో వెలుగుచూసిన భారీ బంగారు నిల్వలు

బన్స్‌వారా జిల్లాలో మూడో బంగారు గని గుర్తింపు

సుమారు 222 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించే అవకాశం

దేశ డిమాండ్‌లో 25 శాతం తీర్చగలదని అంచనా

బంగారంతో పాటు ఇతర ఖనిజాలు కూడా లభించే ఛాన్స్

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న తుపాను... కాకినాడ వద్ద తీరం దాటే ఛాన్స్




ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

పశ్చిమ వాయవ్య దిశగా ఏపీ తీరం వైపు ప్రయాణం

మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం

మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే సూచన

తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరిక

## 'మొంథా' తుపాను వస్తోంది...
# అప్రమత్తంగా ఉండండి
: సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్




- 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలెర్ట్ జారీ
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలీకాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో మిగతా..2లో

# ప్రవాసాంధ్రులకు రక్షణ కవచం
# రూ. 10 లక్షల భరోసా బీమా ప్రారంభం

## "ప్రవాసాంధ్ర భరోసా- మీ కుటుంబానికి ఇక చింత లేదు."

ప్రవాసాంధ్రులకు రూ. 10 లక్షల రక్షణ కవచం: భరోసా బీమా ప్రారంభం

ప్రమాద మరణం లేదా శాశ్వత అంగవైకల్యానికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం.

దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పథకాన్ని ఆవిష్కరించారు.

విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు సహా 18-60 ఏళ్ల ప్రవాసాంధ్రులందరికీ వర్తింపు.

ఆసుపత్రి ఖర్చులకు రూ. 1 లక్ష, మహిళలకు ప్రసూతికి రూ. 50 వేలు అదనం.




అమరావతి : ప్రవాసాంధ్రుల సంక్షేమం, అభివృద్ధి మరియు భద్రతను ధ్యేయంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన 'ప్రవాసాంధ్ర భరోసా బీమా పథకాన్ని' ప్రారంభించింది. విదేశాల్లో జీవనం సాగిస్తున్న తెలుగు వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఏపీఎన్ఆర్టీ సొసైటీ (ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ) ద్వారా ఈ పథకాన్ని అమలు చేయనుంది. ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని మిగతా..2లో

## మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి...
# అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం



- ఢిల్లీలో ఆధునీకీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- ఏఐ-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ
- దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశామని ప్రకటన

"గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి మిగతా..2లో

## కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ



బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు

బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం

ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ

కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి

ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తు మిగతా..2లో

# మునిసిపాలిటీలకు
# రూ. 2,780 కోట్ల భారీ నిధులు

## ఒకేసారి రూ. 2,780 కోట్లు విడుదలతో తక్షణమే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశం

- టెండర్లను వెంటనే పిలిచి, పనులను ప్రారంభించాలని అధికారులకు సీఎం ఆదేశం.
- కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, విలీన గ్రామాలు ఉన్న పురపాలక సంఘాలకు అధిక ప్రాధాన్యం.
- 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా పట్టణాలను 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దడం.
- రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన వేగవంతం కానుంది.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని పురపాలక సంఘాల సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం చారిత్రకమైన నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మినహా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 138 మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కోసం ఏకంగా రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఒకేసారి మంజూరు కావడం మిగతా..2లో

## అంగన్వాడీ సేవలు తెలంగాణ నేల నుంచే బీజం




- 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలపై మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు
- మహిళా శిశు సంక్షేమ శాఖకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోం
- త్వరలో 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకం చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క
- చిన్నారుల కోసం 57 రకాల ఆట వస్తువులు, యూనిఫాంలు అందిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు

: రాజేంద్రనగర్‌లోని టీజీఐఆర్డీ ప్రాంగణంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 181 మంది గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు మిగతా..2లో

## మా మిత్రులుగా ఉండి, మాతో భోజనాలు చేసి...
# బీజేపీకి సహకరించారు: ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు

రాజ్యసభ ఎన్నికల్లో మూడు సీట్లు గెలిచామన్న ఒమర్ అబ్దుల్లా


కొందరి దగా వల్లే ఒక సీటు బీజేపీకి వెళ్లిందని విమర్శ

తమకు మద్దతిచ్చిన కాంగ్రెస్, స్వతంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం



జమ్మూకశ్మీర్‌లో ఇటీవలే జరిగిన రాజ్యసభ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంతృప్తి, అసంతృప్తి రెండూ వ్యక్తం చేశారు. నాలుగు స్థానాల్లో మూడింటిని నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) గెలుచుకోవడం సంతోషంగా ఉన్నప్పటికీ, మిగతా..2లో

## ఆ స్మగ్లర్లను చంపేస్తాం




అమెరికా తమపై ఒక కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆరోపణలు చేశారు. కరేబియన్ సముద్రంలోకి అమెరికా తన విమాన వాహక నౌకను పంపడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ చర్య అని పెంటగాన్ చెబుతున్నప్పటికీ, ఇది తమను లక్ష్యంగా చేసుకున్న బలప్రదర్శనే అని వెనిజులా భావిస్తోంది.

## కవిత 'జనం బాట'.. నాలుగు నెలల సుదీర్ఘ యాత్ర..
# కేసీఆర్ ఫొటో లేకుండానే ప్రజలలోకి!

నిజామాబాద్ జిల్లా నుంచి నాలుగు నెలల పాటు పర్యటన

కేసీఆర్ ఫొటో లేకుండా, జయశంకర్ ఫొటోతో ప్రజల్లోకి

సామాజిక తెలంగాణ లక్ష్యంగా 33 జిల్లాల్లో పర్యటనకు రూపకల్పన



జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజ కీయ భవిష్యత్తుపై కీలక అడుగు వేశారు. 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించడం విశేషం. మిగతా..2లో

శివసూర్య
SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704

ఆదివారం -26- అక్టోబర్,- 2025

## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకండి..
## దేవాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర : తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శనివారము హైదరాబాదులోని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను మంత్రి చేత విడుదల చేయించారు. అలాగే ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మంత్రుని ఎమ్మెల్యే కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ ఆలయ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శ్యామ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..



: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్లో ఉన్న శ్యామ్ మాతృమూర్తి శుక్రవారం రాత్రి చనిపోవడం పట్ల ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి శనివారము శ్యామ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే భౌతిక కా యానికి పూలమానేసి నివాళులర్పించారు. ఆలవెంబడి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో గులాబీ జెండా...
## బిఆర్ఎస్ జెండా ఎగరేసిన మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్!



అశ్వరావుపేట ఆర్సి :భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానూసారం దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు దొడ్డా రమేష్.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాలతో దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ గులాబీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా దొడ్డా రమేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖచ్చితంగా జరుగుతుందని 6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఖచ్చితంగా గుణపాఠం చెబుతారు అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అది



రుజువవ్వడం ఖాయం అని,త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే ఈరోజు పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జున రావు, నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, మండల నాయకులు అంకత ఉమ మహేశ్వరావు, జలగం వాసు, ఊప సర్పంచ్ దారా యుగుందర్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మనరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యూత్ మండల అధ్యక్షులు మండవ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ కుమార్, కాసిని శ్రీను, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, రెడ్డిమళ్ళ నాగయ్య, అబ్దుల్ జిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు!





: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాగులచవితి పూజలు ఘనంగానిర్వహించారు. నాగులచవితి పండుగ పర్వదినం సందర్భంగా అశ్వారావుపేట పట్టణం మరియు పరిసర భక్తులు భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. శైవ క్షేత్రాల్లోని నాగేంద్ర స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు పాలు, గుడ్లు, తేనె, గంధం, కుంకుమలతో నాగదేవతకు అభిషేకాలు పూజలు చేశారు.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పూజల్లో పాల్గొని కుటుంబ సౌఖ్యం, సంతానం మరియు పంటలాభం కోసం నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు పూలతో అలంకరించగా, భక్తులు జపాలు, స్తోత్రాలతో అక్కడి వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు. పండుగ కారణంగా పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

## పోలీసు ఆధ్వర్యంలో కార్బన్ అండ్ సెర్చ్!



అశ్వరావుపేట ఆర్సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ. బి. రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు " చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి చైతన్యం కల్పించే ఉద్దేశంతో అశ్వరావుపేట మున్సిపాలిటీలోని వడ్డెర బజార్ కాలనీ వద్ద నాకాబంది మరియు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 70 మోటార్ సైకిల్ ,4 ఆటోలు, 4 కారులు, ఆరు ట్రాక్టర్లు, రెండు లారీలు మరియు బెల్టు షాపులను సోదా చేసి సుమారు 16 లీటర్ల స్వాధీనపరచుకోనైనది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వడ్డెర బజార్ కాలనీ నివాసులందరికీ డ్రగ్స్ వలన కలిగే అనర్ధాల గురించి వివరించి చైతన్య పరచడం జరిగింది. ఎక్కడైనా మాదక ద్రవ్యాలుకు సబంధించి తెలిస్తే



పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ పి నాగరాజు మరియు ఎస్.ఐ లు యాయతిరాజు, రామ్మూర్తి, అఖిల దమ్మపేట ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి
## అండగా నిలిచిన యువ భారత్ శక్తి ఫౌండేషన్..

అభినందించిన ఎమ్మెల్యే జారే!



:ఖమ్మం జిల్లా వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు ఇటీవల కరెంటు షాక్ కారణంగా తీవ్ర గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో చికిత్స కొనసాగించలేకపోతున్న విషయం తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో రూ.1,00,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా తమ చేతుల మీదుగా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఒకరికి ఒకరు అండగా నిలబడే భావన మనందరిలో పెరగాలన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ప్రేరణ కావాలన్నారు ఆపదలో ఉన్న జుంజునూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దాతలకు మరియు ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిన యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో 50 లక్షల రూపాయలతో
## కళ్యాణ మండపానికి శంకుస్థాపన..



దేవరకద్ర తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో 50 లక్షల రూపాయల ముడా నిధులతో నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణపు పనులకు శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. అనంతరం కొండపై



కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతనమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఇటువంటి దేవాలయాలు ఎక్కడ ఉన్నా వాటిని అభివృద్ధి చేసుకుందామని ఆయన చెప్పారు. తదనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు మైత్రి యాదయ్య, ఖాజా , మల్లు అనిల్ కుమార్ రెడ్డి, అనిల్, జున్ను సురేందర్, గోవింద్ యాదవ్, అలివేలు మంగమ్మ, మన్యం, వేంకటాచారి ,కొండ నరేంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్,లక్ష్మారెడ్డి, కురుమూర్తి, రఘు నాయక్, ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్,ఇఓ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కుంచపర్తి లో మురుగు
## నీటితో రోగాల బారిన పడ్డ కుటుంబం...

ప్రజల ప్రాణాలు పోతున్నా పారిశుద్ధ్య పనులు సున్న!



సత్తుపల్లి ఆర్సి/ :ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో ఒక కుటుంబం వారు స్నానం చేసిన మురుగు నీరు ఇంకుడు గుంత నిర్మించకుండా బయటకు రోడ్డు మీద కు వదలడం వల్ల అదే గ్రామంలో నివసించే పక్క ఇంటి ఓ చిరువ్యాపారి వనమా శ్రీను,రమాదేవి కుటుంబం పారిశుధ్యం పడకేసి గత సంవత్సరం కాలంగా రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం బ్లెడ్,యూరిన్ ఇన్ఫెక్షన్ లు సంభవించి మండల కేంద్రంలోని ఆరోగ్య మాతా ఆసుపత్రి లో చికిత్స తీసుకొని తిరిగి ఇంటికి వచ్చాక కూడా అదే మురుగు నీటి దుర్గంధంతో జీవించడం వల్ల వ్యాధి తగ్గ ముఖం పట్టడం లేదు. ఇట్టి విషయమై స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విజ్ఞప్తి చేసినా చూస్తాం చేస్తాం అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు.ఇటీవల అట్టి విషయమై ఎంపీడీఓ పరిమి రాజారావు మురికి నీరు పరిశీలన చేసి సంబంధిత కుటుంబం వారికి నోటీసు జారీ చేయించినా ఖాతరు చేయడం లేదని వినికిడి.మరి చట్ట ప్రకారం విద్యుత్ కటింగ్,నీటి కుళాయి కటింగ్ చేయాల్సి ఉన్నా చేయకపోవడం వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.చిరు వ్యాపారి కుటుంబం ప్రాణాలు పోయినా పట్టదా ?అని మీడియా ఎదుట శనివారం వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు!




సత్తుపల్లి ఆర్సి :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో శనివారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు న్యాయ చైతన్య సదస్సు సత్తుపల్లి జడ్జి యం. శ్రీనివాసరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోర్టులు ఎన్ని రకాలుగా ఉంటాయి, ఏ కోర్ట్ లో ఏ ఏ కేసులు వాదిస్తారో వివరంగా తెలియజేశారు. అలాగే ప్రాంసరీ నోట్ ఏవిధంగా రాయాలి, అది ఎంత కాలం వరకు చెల్లుబాటు అవుతుంది, ప్రాంసరి నోట్ మీద కేసుకు సంబంధించి కోర్టుకు ఏవిధంగా వెళ్లాలో



తెలియజేశారు. అలాగే సివిల్ కేసులంటే ఏమిటి, క్రిమినల్ కేసులంటే ఏమిటి, బెయిల్ బుల్ కేసులు గురించి, నాన్ బెయిల్ బుల్ కేసుల గురించి వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలో వివరించారు. అలాగే ఈ సదస్సు సందర్భంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కోర్టులకు సంబంధించి , కేసులకు సంబంధించి చాల విషయాలు విద్యార్థులకు తెలియజేసినందుకు సత్తుపల్లి జడ్జికి ధన్యవాదాలు తెలియజేసి, జడ్జి ని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, రామారావు, రాణి, శ్వేత,సమ్మక్క, శిరోమణి, వెంకటేశ్వరరావు, సౌజన్యపాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచారం జోరు
## నవీన్ యాదవ్‌ను గెలిపించాలని
## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి

మంత్రి వివేక్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మండల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలసి శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యాలను అంటకట్టి గెలువాలని చూడటం ప్రతిపక్షాల భ్రమ మాత్రమే



అన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్‌తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపుపై నియోజకవర్గ ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని ఆయన తెలిపారు.?మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి, ఆయనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం ...

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గత (2025 జనవరి నుండి అక్టోబర్ 24 వరకు) నెలలో 7,248 డ్రంకెన్ డ్రైవ్ కేసులు , 14,182 ఓపెన్ డ్రింకింగ్ కేసులు .**



కర్నూలు,శివసూర్య,అక్టోబర్ 25: ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ గారు, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారులు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు







తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. గత ( 2025 జనవరి నుండి అక్టోబర్ 24 వరకు ) నెలలో 7,248 డ్రంకెన్ డ్రైవ్ కేసులు , 14,182 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని, మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమదాలు ఎక్కువగా జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంకెన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు ముమ్మరం చేశారన్నారు. 2025 సెప్టెంబర్ 29 వ తేది నుండి అక్టోబర్ 24 వరకు 85 స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలను నిర్వహించారని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు.

## బస్సు ప్రమాదంపై
## తీవ్ర విచారం వ్యక్తం చేసిన దేశాయ్ గురు రాజారావు



నందవరం,శివసూర్య,అక్టోబర్ 25: దేశాయ్ నెట్వర్క్ అధినేత మరియు బిజెపి ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ ఎమ్మిగనూరు మరియు మంత్రాలయం ఇంచార్జి గురురాజ్ దేశాయ్ ఈ దుర్ఘటన మీద స్పందిస్తూ బస్సు దగ్ధమైన ఘటన తీవ్రంగా కలచివేసిందని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారికి తక్షణ వైద్యం మరియు అవసరమైన సహాయం త్వరితగతిన క్షతగాత్రులకు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియచేశారు. ఈ దుర్గటన కారణంగా తీవ్రంగా ఖండిస్తూ గతంలో కొద్దిరోజుల క్రితం కర్నూలు మరియు ఎమ్మిగనూరు రహదారి మధ్యలో ప్రయాణిస్తున్న శ్రీనివాస ట్రావెల్స్ బస్సు కూడ సుమారుగా 40 మంది ప్రయాణీకులతో వెళ్తుండగా అధికవేగం కారణంగా బోల్తా పడిందని అలాగె ఈ రోజు కూడ ఇంత భాదాకరమైన దుర్ఘటన జరగడం చూస్తుంటే ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణీకుల భద్రతను దృష్టిలో పెట్టకుండా భాధ్యతలేకుండా ధనార్జనే ధ్యేయంగా ట్రావెల్స్ నడుపుచున్నారని, కాబట్టి ఇలాంటి దుర్ఘటనలు పునరావృత్తం కాకుండగా ప్రైవట్ ట్రావెల్స్ వారిని ఎంతటివారైనా వదలకుండా వారిమీద కఠిన చర్యలు తీసుకుని ప్రయాణీకుల ప్రాణాలను కాపాడాలని జిల్లాయంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. అలాగే అంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్తానం కూడా ఇలాంటి దుర్ఘటనలు బవిష్యత్తులో సంభవించకుండా సుమోటాగా కేసును తీసుకుని ప్రైవేట్ ట్రావల్స్ యాజమాన్యానికి కఠిన శిక్ష విధించేలా తీర్పులు ఇవ్వాలని కోరారు.

శివసూర్య తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# సంకట స్థితిలో యూరప్

## (విశ్లేషణ)

తీరికూర్చుని ఉక్రెయిన్ ద్వారా రష్యాను రెచ్చగొట్టి అనవసర యుద్ధానికి కారణమైన యూరప్ దేశాలకు రెండేళ్లు గడిచాక ఆ ఊబి నుంచి గౌరవప్రదంగా బయటపడే మార్గం తెలియటం లేదు. ఎప్పుడేం మాట్లాడతారో, ఎలాంటి ప్రతిపాదన తెస్తారో తెలియని అమెరికా అధ్యక్షుడు దోనాల్డ్ ట్రంప్‌తో తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భేటీ అయ్యాక జరిగిన పరిణామాలతో ఆ దేశాలకు ఎటూ పాలుబోవటం లేదు. ట్రంప్ తాజా ప్రతిపాదన ప్రకారం రష్యా, ఉక్రెయిన్‌లు రెండూ పరస్పరం తలపడుతున్న ప్రాంతం వద్ద వెంటనే యుద్ధం నిలిపివేయాలి. ఆ తర్వాత ఎవరికి వారు విజయం తమదేనని ప్రకటించుకోవచ్చు. దీనర్థం ఏమంటే... తమ భూభాగంలో ఇంతవరకూ రష్యా చొచ్చుకువచ్చి ఆక్రమించిన దోన్బాస్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ మరిచిపోవాలి. ఆ తర్వాత కావాలనుకుంటే రెండు దేశాలూ చర్చించుకుని ఇతరేతర అంశాలపై అంగీకారానికి రావొచ్చు. జెలెన్‌స్కీకి ట్రంప్ వద్ద భంగపాటు ఎదురుకావటం ఇది మొదటిసారి కాదు. ఆయన అధ్యక్షుడైన కొన్నాళ్లకే వైట్‌హౌస్‌కు వెళ్లినప్పుడు అంతర్జాతీయ చానెళ్ల సాక్షిగా ట్రంప్ 'ప్రపంచ కోర్టు' నడిపారు. జెలెన్‌స్కీపై నిప్పులు చెరిగారు. తన ఆత్మగౌరవం కాపాడుకోవటానికి ప్రయత్నించిన ప్రతిసారీ ఆయనకు రెట్టింపు చీవాట్లు పడ్డాయి. చివరకు ట్రంప్ ఇవ్వదల్చుకున్న విందును కూడా బహిష్కరించి వెనుదిరగాల్సి వచ్చింది. అటుపై ఏం జరిగిందో ఏమో... నేతలిద్దరూ సఖ్యంగా కనబడ్డారు. ఉక్రెయిన్ అడిగిన సాయమల్లా చేస్తానని హామీ ఇవ్వటమేకాక రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను దారికితెస్తానని చెప్పారు. గత నెలలో కూడా ట్రంప్... జెలెన్‌స్కీకి పెద్ద వాగ్దానాలే చేశారు. పెను విధ్వంసాన్ని సృష్టించగల తోమహాక్ క్రూయిజ్ క్షిపణులు అందిస్తామని, వాటి సాయంతో కోల్పోయిన భూభాగాన్ని వెనక్కితీసుకోవటంతోపాటు మరింత ముందుకు చొచ్చుకుపోయి రష్యా భూభాగాన్ని ఆక్రమించవచ్చంటూ అభయం ఇచ్చారు. వీటిని నమ్మబట్టే గంపెడంత ఆశతో జెలెన్‌స్కీ మొన్న వాషింగ్టన్ వెళ్లారు. కానీ జరిగింది వేరు. తోమహాక్ ఇవ్వలేనని తేల్చి చెప్పారు.ట్రంప్ తాజా వైఖరి మారదన్న గ్యారెంటీ ఏమీ లేదు. కానీ ఇప్పటికైతే ఇది సరైనది. ఎందుకంటే సోవియెట్ యూనియన్ 15 దేశాలుగా విడిపోయి ప్రధాన భూభాగం రష్యాగా మిగలటంతో ప్రచ్ఛన్నయుద్ధ దశ ముగిసింది. నాటి సోవియెట్ అధ్యక్షుడు గోర్బచెవ్ తమ ఆధ్వర్యంలోని 'వార్సా' కూటమి రద్దయిందని ప్రకటించారు. 'నాటో'లో చేరడానికి సంసిద్ధత తెలిపారు.ఆ రోజుతో నాటో కూటమికి ప్రాతిపదిక లేకుండా పోయింది. దాన్ని రద్దుచేయాలి. కానీ అమెరికా, యూరప్ దేశాలు అందుకు అంగీకరించలేదు. నాటో విస్తరణ ఉండబోదనీ, కొత్తగా ఎవరినీ చేర్చుకోబోమనీ హామీ ఇచ్చాయి. జరిగిందంతా ఇందుకు విరుద్ధం. గత వార్సా కూటమిలోని పది దేశాలను చేర్చుకున్నాయి. ఈ నాటకంలో ఉక్రెయిన్ చివరి పావు. తోమహాక్ సాయంతో మాస్కోతో సహా రష్యా నగరాలన్నిటినీ ధ్వంసం చేయొచ్చు. దాని ప్రయోగానికి అమెరికా బలగాలు రంగంలోకి దిగుతాయి. కానీ ఆ తర్వాత? అది రష్యా-నాటో ఘర్షణగా మారుతుంది. పుతిన్ రెచ్చిపోయి తన పంతం నెరవేర్చుకోవటానికి అణ్వస్త్ర ప్రయోగానికి తెగించే ప్రమాదం ఉంటుంది. ఇది వెనువెంటనే యూరప్‌నూ, ఆపై అమెరికానూ... చివరకు ప్రపంచ దేశాలన్నిటినీ వినాశనం వైపు నెడుతుంది. దీనివల్ల ఒరిగేదేమిటి? నిజానికి, నాటోను అడ్డంపెట్టుకుని అమెరికా జూదమాడుతోంది. గత అమెరికా అధ్యక్షులంతా యూరప్ దేశాలను రష్యాపై ఉసిగొల్పటం, సమస్య జటిలమైనప్పుడు ట్రాక్-2 దౌత్యం ద్వారా రష్యాను చల్లబరచటం ఒక కళగా అభివృద్ధి చేసుకున్నారు. బైడెన్ వరకూ అది సజావుగా సాగింది. కానీ ట్రంప్‌కు దానిపై ఏ మేరకు అవగాహన ఉందన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ తెలిసినా దాన్ని ట్రంప్ గుట్టుచప్పుడు కాకుండా చేయగలరన్న నమ్మకం లేదు. ఇన్నాళ్లూ అమెరికాతో అంటకాగి పోరుగునున్న రష్యాతో సొంతంగా దౌత్యం నెరపటం తెలియని యూరప్‌కు తగిన శాస్తి జరిగింది. ఇప్పటికైనా ఉక్రెయిన్‌ను వెనక్కులాగి, ట్రంప్ తాజా ప్రతిపాదన బాగుందని కీర్తిస్తే ఈ లంపటం నుంచి బయటపడటం ఆ దేశాలకు తేలిక. ఇంకా శ్రుతి మించితే మొదటికే మోసం వస్తుంది.

# జూబ్లీహిల్స్ లో మారుతున్న లెక్కలు, కలిసొచ్చేదెవరికి..!!

జూబ్లీహిల్స్ లో బై పోల్ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మూడు ప్రధాన పార్టీల నేతలు ప్రచారంలోకి దిగారు. సర్వే నివేదికల ఆధారంగా వ్యూహాలను మార్చుతున్నారు. బీఆర్ఎస్ ప్రచార బాధ్యతలను సీనియర్లకు అప్పగించారు. సీఎం రేవంత్ జూబ్లీహిల్స్ లో గెలుపు వ్యక్తిగత ప్రతిష్ఠగా భావిస్తున్నారు. మంత్రులకు ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వ్యూహం మార్చింది. కాంగ్రెస్ - బీజేపీ లక్ష్యంగా కొత్త తరహా ప్రచారం చేస్తోంది. దీంతో, నియోజకవర్గంలో ప్రచారం వేళ రాజకీయం మరింత హోరాహోరీగా మారుతోంది. జూబ్లీహిల్స్ లో గెలుపు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ ప్రతి వ్యూహాలను అమలు చేస్తున్నాయి. కాంగ్రెస్ గెలుపు కోసం నేరుగా సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్నారు. మంత్రులను డివిజన్ల వారీగా రంగంలోకి దించుతున్నారు. ప్రచారం చివరి రెండు రోజులే తానే రంగంలోకి దిగాలని డిసైడ్ అయ్యారు. బీఆర్ఎస్ సర్వే నివేదికలు తమకే అనుకూలంగా ఉన్నాయని ధీమా వ్యక్తం చేస్తోంది. బీజేపీ ముఖ్య నేతలు ప్రచారం సాగిస్తున్నారు. ఇదే సమయంలో కేటీఆర్ కొత్త నినాదంతో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లలో కేసీఆర్‌ని తిట్టడం తప్ప సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణకు ఏమి చేశారని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిస్తే తాము మోసం చేసి..నా తమకు ఓటు వేశారని అంటారంటూ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో పాలనా పరమైన లోపాలను ప్రధానంగా ప్రస్తావన చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులకి మధ్య సయోధ్య లేక కొట్టుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో హామీలిచ్చి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. ఓటు కోసం కాంగ్రెస్ వాళ్లు ప్రమాణం చేస్తారని.. తర్వాత



పట్టించుకోరని ఎద్దేవా చేశారు. మళ్లీ కేసీఆర్‌ని అధికారంలోకి తెచ్చుకోవటానికి.. జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని పిలుపునిచ్చారు. అన్ని మతాల వారిని, అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ మోసం చేసిందని ఆక్షేపించారు. మైనార్టీ సబ్ ప్లాన్ పెడతామన్నారని.. అది కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఓటు అడగటానికి కాంగ్రెస్ నేతలు వస్తే బాకీ కార్డు చూపెట్టాలని సూచించారు. అటు కాంగ్రెస్ సైతం ధీటుగా ప్రచారం చేస్తోంది. మంత్రులు.. పలు నామినేటెడ్ పదవుల్లో ఉన్న నేతలు ప్రతీ ఇంటిని టచ్ చేస్తున్నారు. దీంతో.. ఇక్కడ ఈ రెండు పార్టీల వ్యూహాలు ఎవరికి కలిసి వస్తాయనేది రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# ఏపీలోనూ "హైడ్రా".. పవన్ కళ్యాణ్ షాకింగ్ కామెంట్స్ !!

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "హైడ్రా" పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. లేటెస్ట్ గా ఈ హైడ్రా వ్యవస్థపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు విజయవాడకు వెళ్లిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.. డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని పవన్ క్యాంపు కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను పవన్ అభినందించారు.

**తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం..**

పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. హైడ్రా లాంటి వ్యవస్థలు పాలనలో పారదర్శకతను తీసుకురావడమే కాకుండా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తాయన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు, ఫేక్ రికార్డులు వంటి సమస్యలను పూర్తిగా నివారించడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. ఇది కేవలం సాంకేతిక వ్యవస్థ మాత్రమే కాదని టెక్నాలజీ ఆధారంగా రూపొందిన సమగ్ర పరిపాలనా మోడల్ అని పవన్ అభిప్రాయపడ్డారు. రంగనాథ్ లాంటి నిబద్ధత గల అధికారులే వ్యవస్థలకు జీవం పోస్తారని ప్రశంసించారు. కొత్త వ్యవస్థను సృష్టించడమే కాకుండా.. సరైన అధికారిని ఎంపిక చేసి, పూర్తి స్వేచ్ఛతో పని చేసే అవకాశం ఇవ్వడం నిజంగా అభినందనీయం అన్నారు. అధికారులు స్వతంత్రంగా, భయపడకుండా పని చేసే వాతావరణం ఏర్పడితేనే ప్రజల అంచనాలకు తగిన ఫలితాలు వస్తాయని పవన్ పేర్కొన్నారు. రంగనాథ్ సమర్థత, క్రమశిక్షణ వల్ల ఈ ప్రాజెక్ట్ ప్రజల మన్ననలు పొందుతోందని చెప్పారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇలాంటి వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. హైడ్రా తెలంగాణలో సక్సెస్ అయితే దాని మోడల్‌ను ఏపీతో



పాటు ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించాలన్నారు. భూమి అక్రమాలను అరికట్టడం దేశవ్యాప్త అవసరమని స్పష్టం చేశారు. హైడ్రా ద్వారా ప్రభుత్వ భూముల డిజిటల్ మ్యాపింగ్, జియో ట్యాగింగ్, రియల్ టైమ్ మానిటరింగ్, డ్రోన్ సర్వేలు వంటి పద్ధతులను అమలు చేస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రా టీమ్ విజయవంతంగా పని చేస్తోంది. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తూ హైడ్రా దూసుకుపోతోంది. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని.. ఫీల్డ్‌లోకి దిగి తక్షణ చర్యలు చేపడుతోంది. ఎక్కడ సమస్య ఉందో అక్కడే ప్రత్యక్షమై, యాక్షన్ మొదలు పెడుతూ ఆక్రమణలకు గురైన భూములకు విముక్తి కలిగిస్తోంది.

# తెలంగాణలో రూ.11,000 కోట్లతో బిగ్ రోడ్ ప్రాజెక్ట్స్

రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన దిశగా తెలంగాణ ప్రభుత్వం పలు నిర్ణయాలను తీసుకుంది. రోడ్ల నిర్మాణం, వాటి మరమ్మతులు, కొత్త మార్గాలను అందుబాటులోకి తీసుకుని రావడం, మారుమూల ప్రాంతాలకూ ఈ సౌకర్యాన్ని కల్పించే దిశగా ముందడుగు వేసింది.దీనికోసం వేల కోట్ల రూపాయలను వ్యయం చేయనుంది. 2026 నాటికి ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసే దిశగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. రోడ్ల నిర్మాణంపై ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400 రోడ్లను హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టును 32 ప్యాకేజీలుగా విభజించి, మొత్తం 11,000 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే నెలలో టెండర్లను ఖరారు చేస్తామని, వచ్చే ఏడాది పనులు ప్రారంభమౌతాయని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే రోడ్ల నాణ్యత, కనెక్టివిటీలో తెలంగాణ.. దేశంలోని ఇత రాష్ట్రాలన్నింటికీ కూడా ఆదర్శంగా మారుతుందని మంత్రి కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అద్దాల్లాంటి రహదారులతో తెలంగాణను తీర్చిదిద్దడానికి తాము కట్టుబడి ఉన్నామని, ఈ ప్రాజెక్ట్ అమలులో పూర్తి పారదర్శకతను పాటిస్తామని, అత్యుత్తమ నాణ్యతతో వాటిని డెవలప్ చేస్తామని అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కు సంబంధించిన టెండర్ల ప్రక్రియను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. గ్రేడ్ 1 వంటి వాళ్లే కాకుండా చిన్న కాంట్రాక్టర్లు



కూడా ఇందులో పాల్గొనవచ్చని, బిల్లుల పెండింగ్ భయాలు అవసరం లేదని వ్యాఖ్యానించారు. బిల్లులు సకాలంలో విడుదల కావడంపై చిన్న కాంట్రాక్టర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వాటిని త్వరితగతిన విడుదల చేస్తామని పేర్కొన్నారు. తన మంత్రిత్వ శాఖలో 100 కోట్ల రూపాయల విలువైన పెండింగ్ బిల్లులను క్లియర్ చేశామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. మరో 50 కోట్ల రూపాయలను త్వరలో విడుదల చేస్తామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చెల్లింపులు అందక చాలా మంది చిన్న కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడ్డారని, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్తున్నారని, మిగిలిన అన్ని బకాయిలను త్వరలో పరిష్కరిస్తామని వెంకటరెడ్డి హామీ ఇచ్చారు.

# భారత్ తో గొడవల వేళ.. చైనాతో డొనాల్డ్ ట్రంప్ బిగ్ డీల్



: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసియా పర్యటన ప్రారంభమైంది. తన వాణిజ్య విధానాలతో ఇప్పటికే తీవ్రంగా ప్రభావితమైన ఈ రీజియన్ దేశాలతో పలు ఒప్పందాలు కుదుర్చుకోనున్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో సమావేశం కానున్నారు. ఈ భేటీపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. దీనికి సంబంధించిన తేదీ గానీ, వేదిక గానీ ఇంకా ఖరారు కాకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఆసియాన్ సమ్మిట్ సైడ్ లైన్స్ లో భాగంగా ఈ భేటీ ఉంటుందని తెలుస్తోంది. అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం రాత్రి వాషింగ్టన్ నుండి ఎయిర్ ఫోర్స్ వన్ లో ఆసియా దేశాల పర్యటనకు బయలుదేరారు డొనాల్డ్ ట్రంప్. మలేషియా, జపాన్, దక్షిణ కొరియా దేశాలలో అయిదు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ ఏడాది జనవరిలో బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆసియాలో ఇది ఆయన తొలి పర్యటన కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే- ఆయన చేపట్టిన సుదీర్ఘ విదేశీ యాత్ర కూడా ఇదే. ఈ పర్యటనలో భాగంగా వాణిజ్యం, ఖనిజాలు, కాల్పుల విరమణ ఒప్పందాలు కుదుర్చుకోవాలని ట్రంప్ భావిస్తోన్నారు. వీటి తర్వాతే దక్షిణ కొరియాలో గురువారం షీ జిన్‌పింగ్‌తో ముఖాముఖి సమావేశం ఉంటుందని చెబుతున్నారు. ఇజ్రాయెల్-గాజా ఘర్షణల్లో తాము కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని నిలుపుకోవాలని ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో చైనాతో వాణిజ్య యుద్ధం కూడా ముగిసే సూచనలు కనిపించట్లేదు. అమెరికా, చైనా మధ్య వాణిజ్య సంబంధాలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండట్లేదు.

ఒకరి ఉత్పత్తులపై మరొకరు టారిఫ్ పెంచుకుంటూ పోయాయి. ఖనిజాలు, సాంకేతికతలలో వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేస్తామని కూడా ఈ రెండు దేశాలు చెప్పుకొచ్చాయి. ప్రపంచంలో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఎదిగిన ఈ రెండు దేశాలు వాణిజ్య యుద్ధానికి దిగడం వల్ల ఆసియా రీజియన్ లో కొంత ఉద్రిక్తతకు దారి తీసింది. రెసిప్రోకల్ టారిఫ్ విధానాల వల్ల వాణిజ్యరంగం ప్రభావితమైంది. 2020లో ట్రంప్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలో పొందుపరిచిన పలు అంశాలను చైనా ఉల్లంఘించింది. అదే సమయంలో చైనాపై 155 శాతం టారిఫ్ విధించారు డొనాల్డ్ ట్రంప్. కొత్త టారిఫ్ నవంబర్ 1 నుంచి అమలులోకి రానుంది. దీనికంటే ముందే- ట్రంప్ ఆసియా దేశాల పర్యటన చేపట్టడం, జిన్ పింగ్ తో సమావేశం అయ్యే అవకాశాలు ఉండటం వల్ల టారిఫ్ వ్యవహారంలో అమెరికా ఓ అడుగు వెనక్కి వేయవచ్చనే అభిప్రాయాలు ఉన్నాయి. కాకపోతే.. ట్రంప్- జిన్ పింగ్ మధ్య ద్వైపాక్షిక భేటీ ఏర్పాటు కావడంపై స్పష్టత ఉండట్లేదు. ఆసియా పర్యటనలో భాగంగా మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఆదివారం ప్రారంభం అయ్యే ఆసియాన్ సమ్మిట్‌లో ట్రంప్ పాల్గొననున్నారు. థాయ్‌లాండ్- కంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పర్యవేక్షించవచ్చు. అనంతరం ట్రంప్ జపాన్‌కు బయలుదేరి వెళ్తారు. కొత్తగా ఎన్నికైన ప్రధాని సనాయ్ టకైచీతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత, దక్షిణ కొరియాలోని బుసాన్‌లో అంతర్జాతీయ వాణిజ్య సమ్మిట్ ఆరంభానికి ముందు జిన్‌పింగ్‌తో సమావేశం కావాలని ట్రంప్ యోచిస్తోన్నారు.

## కవిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ వెంకట్ ఫిర్యాదు..!



**హైదరాబాద్, :** మాజీ ఎమ్మెల్సీ కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చేసిన ఆరోపణల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 2న కవిత చేసిన ఆరోపణలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ ఆయన ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగినట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె అయిన ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. ఓ నలుగురు వ్యక్తులు కేసీఆర్‌కు తెలియకుండానే రాష్ట్ర సంపదను రాబందుల్లా దోచేశారని కవిత ఆధారాలతో ఆరోపించారు అని వెంకట్ పేర్కొన్నారు. ఇదే అంశంపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పాం. గత ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మును రాబట్టి వాటితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము అని బల్మూర్ వెంకట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడినట్లు బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' ఆరోపణలతో ప్రచారం చేస్తుండటంపై వెంకట్ మండిపడ్డారు. నిజానికి రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుతిన్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. వారు దోచుకున్న ఆ అవినీతి సొమ్ము వెలికి తీస్తే రాష్ట్ర ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మీరు గుద్దే గుద్దుడికి కాంగ్రెస్ తుక్కు తుక్కు కావాలి..!



**హైదరాబాద్, :** తెలంగాణ భవన్‌లో జరిగిన జాయినింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. అలాగే కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడం తప్పా ఇంకేమీ చేయలేదని ధ్వజమెత్తారు. ఒకవేళ జరగబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్ళు గెలిస్తే.. 'మేము మోసం చేసినా మాకు ఓటు వేశారు' అని వాళ్ళే అంటారని అన్నారు. ముఖ్యమంత్రి వాళ్ళ ప్రభుత్వం ఏం చేస్తుందో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రుల అంతర్గత కలహాల గురించి ప్రస్తావిస్తూ.. పార్టీలోని మంత్రులు గత వారం కొట్టుకున్నారని.. ఉపఎన్నికల్లో మీరు గుద్దే గుద్దుడికి కాంగ్రెస్ వాళ్లు తుక్కు తుక్కు కావాలి అంటూ కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి.. వాళ్ళు జాదుగాళ్ళు అంటూ చురకలు అంటించారు. ఇక గతంలో జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల అంశాన్ని లేవనెత్తుతూ.. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో అది, ఇది చేస్తామని చెప్పి ఒక్క పైసా కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వచ్చినప్పుడు, 800 రోజుల్లో ఉన్న బాకీ కార్డుని వారిని అడగాలని ప్రజలకు సూచించారు. చివరగా, కాంగ్రెస్ వాళ్ళు ప్రమాణం చేయమంటారు. కళ్ళు మూసుకొని అని బీఆర్ఎస్‌కి ఓటు వేయండి అంటూ ఓటర్లకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో కుండపోత.. భారీగా ట్రాఫిక్ జామ్



హైదరాబాద్: నగరంలో పలు చోట్ల భారీ వర్షం కురుస్తోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, సోమాజీగూడ, ఖైరతాబాద్, లక్డీకపూల్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, సనత్‌నగర్, మోహిదీపట్నం, అత్తాపూర్, ఆరాంఘర్, కూకట్‌పల్లి, మూసాపేట్, బాలానగర్‌లో కుండపోతగా వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై.. కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కాగా, ఏపీలోని దక్షిణ కోస్తా జిల్లాలకు ఐఎండీ.. అత్యంత అప్రమత్తత ప్రకటించింది. 27, 28 తేదీల్లో రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ నెల 27న భారీ వర్షాలు పడే అవకాశముందని.. బాపట్ల, ప్రకాశం, కడప, నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. 20 సెంటీమీటర్ల పైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. నంద్యాల, చిత్తూరు, పల్నాడు, గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయ్యింది. ఈ నెల 28న కాకినాడ సమీపంలో మెంథా తీవ్ర తుఫాన్. తీరం దాటనుంది. తీవ్ర తుఫాన్ తీరం దాటే సమయంలో కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, గుంటూరు, పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, వైఎస్సార్ కడప జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది.

## జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు..
## కానీ వారికి డీసీసీ పదవి రాదు: టీపీసీసీ చీఫ్ మహేష్



హైదరాబాద్: సమర్థులను డీసీసీ అధ్యక్షులుగా ఎంపిక చేస్తామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జిల్లాల నుంచి భారీ అప్లికేషన్లు వచ్చాయన్నారు. కనీసం ఐదు ఏళ్లు పార్టీలో పని చేసి ఉండాలన్న నిబంధన ఉందని, ఇవాళ అధిష్ఠానం సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు తన అభిప్రాయం తీసుకుని లిస్ట్ ఫైనల్ చేస్తుందని, సామాజిక న్యాయం ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పదవుల్లో ఉన్నవారికి డీసీసీ పదవి ఇవ్వరాదనే నియమం ఉందన్నారు. అలాంటి వారికి ఈ పదవి రాదు అని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఏఐసీసీ పరిశీలకులు పర్యటించారు. తమ రిపోర్టులను రెడీ చేసి అధిష్టానానికి అందజేశారు. క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, వివిధ సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఒక్కో జిల్లా నుంచి ముగ్గురు పేర్లతో కూడిన లిస్ట్‌ను ఇచ్చారు. ఏఐసీసీ పరిశీలకులు అందించిన ఈ రిపోర్టుల ఆధారంగానే డీసీసీ పదవులు ఖరారు కానున్నాయి. ఈ రిపోర్టులపై లోతైన విశ్లేషణ, చర్చ అనంతరం తుది నిర్ణయానికి రానున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంస్థాగత నియామకాలు జరుగుతున్నాయి. ఈ నియామకాల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపిక ఎంతో ముఖ్యమైనది. ఇది పార్టీ యంత్రాంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి.

# డెత్ ట్రావెల్స్




గాల్లో తేలుతున్నదో... రోడ్డుపై ఉరకలెత్తుతున్నదో తెలియనంత పెనువేగంతో దూసుకు పోయే ట్రావెల్స్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు సమీపాన ప్రమాదంలో చిక్కుకుని 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇటీవల ఈ రకం బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. పదిరోజుల క్రితం రాజస్థాన్‌లో కూడా ఇలాంటి బస్సే తగలబడి 20 మంది మరణించారు. ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో తాజా ప్రమాదం జరిగిందంటున్నారు. చూడటానికి భారీగా కనిపిస్తూ మెరిసే అద్దాలతో, సకల హంగులతో, స్లీపర్ కోచ్‌లుగా ఉండే ఈ బస్సులు తక్కువ వ్యవధిలో గమ్యాన్ని చేరుస్తా యని ఆశిస్తారు. అంత వేగంతో పోవటానికి అవసరమైన ఏర్పాట్లున్నాయో లేదో ఎవరూ గమనించుకోలేరు. ఇవి రోడ్డెక్కింది మొదలుకొని పాదచారుల నుంచి వాహనదారుల వరకూ అందరినీ హడలెత్తిస్తాయి. డిజైన్ రీత్యా చూసినా, బస్సు అంతర్నిర్మాణంఅందంగా కనబడటానికి వాడే మెటీరియల్ గమనించినా అవి ఏమాత్రం సురక్షితం కాదని తెలిసిపోతుంది. సీట్ల మధ్య తక్కువ స్థలం ఉండటంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులకు తప్పుకునే వ్యవధి ఉండదు. ఇవి ఎక్కువగా రాత్రివేళల్లో వెళ్తుంటాయి కాబట్టి ప్రయాణికులు నిద్రలోకి జారుకుంటారు. మెలకువ వచ్చి ఏదో జరిగిందనిగుర్తించేలోపే మంటలు చుట్టుముడతాయి. కనీసం పక్కవారిని అప్రమత్తం చేయటం మాట అటుంచి, గమనించినవారు తప్పుకోవటమే అసాధ్యమవుతుంది. గందరగోళం ఏర్పడి తోపులాట చోటుచేసుకుంటుంది. ఇక సురక్షితంగా బయటపడేదెక్కడ? సుదూర ప్రయాణాల్లో డ్రైవర్లకు తగిన విశ్రాంతికి సమయం చిక్కకపోతే, అలసటకు లోనయితే కునుకుతీసే ప్రమాదం ఉంటుంది. రాత్రివేళ ప్రమాదాలకు ఇదొక కారణం. దానికితోడు బస్సు లోపల సర్వసాధారణంగా బెర్త్‌ల కోసం వాడే ఫైబర్, రెగ్జిన్, తెరల కోసం ఉపయోగించే పాలియెస్టర్, సిల్క్ వగైరాలు మండే స్వభావం ఉండేవి. చిన్న నిప్పురవ్వ చాలు... సెకన్ల వ్యవధిలో భగ్గున మండటానికి! నిప్పంటుకున్నప్పుడు కేబుళ్లు దగ్ధమై ఎమర్జెన్సీ డోర్‌లు సైతం మొరాయిస్తాయి. అదృష్టవశాత్తూ తెరుచుకునే సందర్భా లున్నా కనీసం 8,9 అడుగుల ఎత్తులో స్లీపర్‌లపై ఉన్నవారు వాటివద్దకు చేరుకోవటం



అయ్యే పనేనా? అద్దాలైనా అంత సులభంగా బద్దలుకావు. ఇవన్నీ ముప్పును మరింత పెంచేవే. ఈ రకం బస్సుల సంక్లిష్ట నిర్మాణం వల్ల ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు బయటి వారు సాయపడాలన్నా అసాధ్యమే. రోడ్డు ప్రమాదాలు సహజంగా జరిగేవికాదని, మనుషుల తప్పిదాల వల్లా, నిర్లక్ష్యంవల్లా అవి చోటుచేసుకుంటాయని గతంలో ఫార్ములా వన్ ఛాంపియన్‌షిప్ గెలిచిన వ్యాపారి మారియో గాబ్రియెల్ అన్నారు. తాజా ప్రమాదం విషయంలో కూడా అది అక్షరాలా నిజం. స్లీపర్ బస్సులు సాధారణంగా ఏసీ సదుపాయంతో ఉంటాయి. సాధారణ బస్సులతో పోలిస్తే ఈ బస్సుల్లో అధిక విద్యుత్ అవసరమవుతుంది. ఏసీని కనీసం 24 డిగ్రీల వద్ద ఉంచాలి. కానీ అంతకన్నా తగ్గిస్తే చల్లదనం పెరగొచ్చుగానీ దానివల్ల విద్యుత్ వినియోగం ఎక్కువవుతుంది. ఆ మేరకు కేబుళ్లపై ఒత్తిడి పెరిగి అవి త్వరగా వేడెక్కుతాయి. కంప్రెసర్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. దానికి మధ్యమధ్యలో విరామం ఇవ్వకపోతే పనితీరు దెబ్బతింటుంది. వీటన్నిటినీ ఎప్పటికప్పుడు తనిఖీ చేసు కుంటూ అవసరాన్నిబట్టి మారుస్తుండాలి. లేనట్టయితే షార్ట్ సర్క్యూట్‌కు దారితీస్తుంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేవారు వీటిని నిశితంగా గమనిస్తున్నారా? ప్రమాదానికి లోనయిన బస్సు ఫిట్‌నెస్ బాగానే ఉందని రవాణా అధికారులు చెబుతున్నారు. అందులోని నిజానిజాల సంగతటుంచి అంతటి పెనువేగంతో వెళ్లేందుకు అనువుగా మన రోడ్లు ఉంటున్నాయా? అధిక వేగంతో పోయే వాహనాలను నడిపేవారి సామర్థ్యాన్ని కొలిచేందుకు విడిగా పరీక్షలుంటున్నాయా? ఎంతో చురుగ్గా ఉండేవారు చోదకులుగా ఉంటే క్లిష్ట సమయాల్లో తక్షణం స్పందించగలుగుతారు. లేనట్టయితే పెను ప్రమాదాలకు కారణమవుతారు. అసలు ఈ మాదిరి బస్సులపై రెండు దశాబ్దాల క్రితంనుంచే చైనా, జర్మనీ వంటి దేశాల్లో నిషేధం అమలవుతోంది. మన దేశం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనట్టే ఉంది.

# ఉద్రిక్తతను పెంచుతున్న ట్రంప్!




డోనాల్డ్ ట్రంప్ రష్యాలోని రెండు పెద్ద చమురు కంపెనీలపై తాజాగా విధించిన ఆంక్షలతో మరోమారు ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టారు. ముడిచమురు ధరలు ఐదుశాతం పైగా పెరిగి దిగుమతి చేసుకొనే దేశాలన్నింటి బడ్జెట్లను తారుమారు చేయటమే కాదు, వినియోగదారుల మీద భారం మోపేందుకు తెరతీశాడు. డోనాల్డ్ ట్రంప్, అతగాడికి మద్దతిస్తున్న పశ్చిమ దేశాల బాధ్యతా రాహిత్యమే దీనంతటికీ కారణం. హంగరీ రాజధాని బుడాపెస్ట్‌లో పుతిన్‌తో మరో భేటీ జరిపి సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన ట్రంప్ అలాంటి సమావేశం లేదని, మాటలతో ప్రయోజనం లేదని చెప్పేశాడు. తాత్కాలిక కాల్పుల విరమణతో ప్రయోజనం లేదని, శాశ్వత పరిష్కారం కుదరాలని పుతిన్ తెగేసి గతంలోనే చెప్పాడు. నెల లేదా కొద్ది నెలల పాటు మిలిటరీ చర్య నిలిపివేస్తే ఆ వ్యవధిని ఉపయోగించుకొని ఉక్రెయిన్‌కు సాయుధ జవసత్వాలు చేకూర్చటం పశ్చిమ దేశాల ఎత్తుగడ అని తెలుసుగనుకనే చర్చల సమయంలో కూడా దాడులను ఆపేది లేదని రష్యా స్పష్టం చేసింది. తెలివితేటలు అమెరికా అబ్బసొత్తు కాదు, 'తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడు వస్తాడని' పెద్దలు ఊరికే చెప్పలేదు.ట్రంప్‌తో సహా ఎవరు కోరినా మాట్లాడటానికి సిద్ధమన్న పుతిన్ ఎక్కడన్నా బావేగానీ వంగతోట దగ్గర కాదన్నట్లుగా తమ దేశభద్రత గురించి రాజీ పడేది లేదనే వైఖరిని తీసుకున్నాడు. నాటోను విస్తరించి ఉక్రెయిన్‌కు సభ్యత్వం ఇచ్చి తమ ముంగిట ఆయుధాలు పెట్టవద్దన్న రష్యా న్యాయమైన కోరికను మన్నిస్తే ఇంత జరిగేది కాదు, దానితో అసలు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. పోనీ అదేమన్నా గొంతెమ్మ కోరికా! కానే కాదు, సోవియట్ విచ్ఛిన్న సమయంలో నాటోను రష్యా వైపునకు విస్తరించబోమని అమెరికాతో సహా పశ్చిమదేశాలన్నీ మూడున్నర దశాబ్దాల క్రితం చెప్పాయి. ఆ మాట నిలుపుకోవాలనే రష్యా కోరుతున్నది. కానీ అమెరికా నాయకత్వంలోని పశ్చిమదేశాలు రష్యాను దెబ్బతీయాలనే ఉన్మాదంతో యావత్ ప్రపంచాన్నే ఇబ్బందుల పాలు చేస్తున్నాయి. ఎవరి భద్రతను వారు చూసుకోవటం సహజ హక్కు. ఆ రీత్యా పశ్చిమదేశాల కుట్రలకు వ్యతిరేకంగా రష్యా 2014 నుంచి తన రక్షణ కార్యాచరణకు పూనుకుంది. దానిలో భాగంగా అప్పటివరకు తమకెలాంటి ముప్పు తలపెట్టలేదు పోనీలే అని ఉపేక్షించి క్రిమియా ద్వీపకల్పాన్ని ఉక్రెయిన్‌లో కొనసాగనిచ్చేందుకు అంగీకరించిన రష్యన్లు ఒకనాటి తమ ప్రాంతాన్ని విలీనం చేసుకున్నారు. ఉక్రెయిన్ స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తే ఆ పరిస్థితి తలెత్తి ఉండేది కాదు, రష్యాకు వ్యతిరేకంగా అమెరికా కుట్రలో భాగస్వామి కావటంతో దానికి అనూహ్యమైన గుణపాఠాన్ని పుతిన్ యంత్రాంగం నేర్పింది. పోనీ అప్పటి నుంచి తగిన జాగ్రత్తలు తీసుకున్నదా అంటే అదీ లేదు. అందుకే 2022 ఫిబ్రవరి చివరి వారం నుంచి రష్యా మిలిటరీ చర్య ప్రారంభించి ఉక్రెయిన్‌కు మరో పాఠం చెప్పేందుకు పూనుకుంది, గత 1,338 రోజులుగా కొనసాగుతున్నది. మెల్లమెల్లగా నాలుగోవంతు ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. ఏ రీత్యా చూసినా రష్యాను వెనక్కు కొట్టే స్థితిలేదని అందరికీ తెలుసు, అయినప్పటికీ డోనాల్డ్‌ట్రంప్, ఐరోపా సమాఖ్య ప్రతిష్టకుపోయి ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెడుతున్నందున యావత్ దేశాలు వాటి బాధ్యతారాహిత్యాన్ని నిరసించాలి. తాను అధికారానికి వచ్చిన ఇరవై నాలుగు గంటల్లో ఉక్రెయిన్ పోరు నిలిపివేస్తానని చెప్పిన ట్రంప్ అనేక పిల్లిమొగ్గలు వేశాడు, ఆ పరంపరలో భాగమే రష్యా చమురు కంపెనీలపై తాజా ఆంక్షలు. ఇప్పటివరకు తీసుకున్న చర్యలేవీ రష్యాను ప్రభావితం చేయలేకపోయాయి. తాజా ఆంక్షల ప్రభావం ఎలా ఉండేదీ చూడాల్సి ఉంది. చైనా ఎలాగూ లొంగే ఘటం కాదని తెలుసు గనుక మనకంటే ఎక్కువ కొనుగోలు చేస్తున్నప్పటికీ మౌనంగా ఉన్నాడు ట్రంప్. కానీ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు మనదేశం మీద అపరాధ పన్నులు వేశాడు.దానికి మనదేశం లొంగలేదు.సరిగ్గా తాజా ఆంక్షల ప్రకటనకు ముందు కొనుగోలు నిలిపివేసేందుకు మోడీ అంగీకరించినట్లు ఒక ప్రకటన చేశాడు. రష్యన్ కంపెనీలపై ఆంక్షలతో చైనా, మనదేశం కూడా ముడిచమురు దిగుమతులు ఆపివేస్తాయన్నది పశ్చిమదేశాల ఆశ. దీనికి ప్రతిగా రెండు దేశాలూ ఏం చేస్తాయో చూడాల్సి ఉంది. తాజా ఆంక్షలు లేదా ట్రంప్ వైఖరి తాత్కాలికమా లేక మరోసారి మారుతుందా? ఎందుకంటే అవి రష్యాకే పరిమితం కాదు, అనేక దేశాలు అమెరికా, ఐరోపా దేశాలతో సంబంధాలను సమీక్షించుకోక తప్పనిస్థితిని ట్రంప్ కల్పించాడు. మనదేశమూ ఒక స్పష్టమైన వైఖరిని తేల్చుకోకతప్పదు.

# మహా గట్‌బంధన్ సవాల్



బీహార్ శాసనసభ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ (మహా గట్‌బంధన్) తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అంతేకాదు, ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) అధ్యక్షుడైన ముఖేష్ సహాని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. ఇండియా బ్లాక్ తీసుకున్న ఈ నిర్ణయంతో ఇంతకాలం ప్రతిపక్ష ఇండియా బ్లాక్‌లో ఐక్యత లేదంటూ బిజెపి, జెడియు దళం లంకించుకున్న ప్రచారాన్ని తిప్పికొట్టినట్లయింది. మహా గట్‌బంధన్ ఇచ్చిన షాక్‌తో ఎన్‌డిఎ పరిస్థితి గుక్కతిప్పుకోలేకుండా ఉంది. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గత దశాబ్దంన్నరలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా గట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ పార్టనర్లకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. బిజెపి ఈ నైజం పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే (శివసేన గ్రూపు) నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ%శా%బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. రెండు దశల ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు గురువారంతో తుది గడువు ముగిసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహపూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. రాజ్యాంగ విధ్వంసానికి, నిరంకుశత్వాన్ని పాదుకొల్పుతున్న బిజెపిని నిలువరించడం అత్యవసరం. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ మతతత్వ-కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయి. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్యవాదులు కోరుకుంటున్నారు.


శివసూర్య
RNI APTEL : 2023/88704
SHIVA SURYA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
ఆదివారం - 26 - అక్టోబర్ - 2025

# ఉసిరితో కలిపి..

చలికాలం మొదలైంది. వాతావరణంలో మార్పులతో వైరల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, ఆహారం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉన్నది. ముఖ్యంగా, సీజనల్ పండ్లతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అందిపుచ్చుకోవడం మంచిది. చలికాలంలో ఉసిరికాయలు ఎక్కువగా దొరుకుతాయి. కాలానుగుణంగా కాసే ఉసిరితో ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా ప్రయోజనం కలుగుతుంది. ఇక ఒంట్లో వేడిని పెంచడంలో మిరియాలు ముందుంటాయి. ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం ద్వారా.. పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. ఉసిరిలో విటమిన్ ఎ, సి, ఇతోపాటు ఐరన్, క్యాల్షియం, ఫైబర్, వివిధ రకాల యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. మిరియాల్లోనూ విటమిన్ ఎ, కె, ఇ, బి1, బి2, బి5, బి6, కాపర్, మాంగనీస్, ఐరన్, క్యాల్షియం, పొటాషియం, సెలీనియం, జింక్, క్రోమియం వంటి క్రియాశీల సమ్మేళనాలు అనేకం ఉంటాయి. ఈ రెండూ కలిస్తే.. శక్తిమంతమైన ఔషధం తయారవుతుంది. చలికాలంలో ఎదురయ్యే సాధారణ సమస్య.. జలుబు. దీనికి ఉసిరి, మిరియాలకు మించిన ఇంటి ఔషధం లేదు. ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే.. సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉసిరిలోని విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని సమతుల్యం చేస్తుంది. మిరియాలు శరీరానికి అంతర్గతంగా వెచ్చదనాన్ని అందిస్తాయి. శ్లేష్మం పేరుకుపోకుండా నివారిస్తాయి. ఉసిరి, మిరియాలలో యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ లక్షణాలు పుష్కలం. చలికాలం ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి ముందుంటాయి. శ్వాసకోశ వ్యవస్థను శుభ్రం చేయడంతోపాటు వివిధ రకాల ఫ్లూ జ్వరాల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. దీనిని శరీరం పూర్తిగా శోషించుకోవడానికి, మిరియాలలోని పైపెరిన్ సాయపడుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంలో ఉసిరి కీలకంగా ఉంటుంది. దాన్ని మిరియాలతో కలిపి తీసుకుంటే.. ఆయా ప్రయోజనాలు రెట్టింపవుతాయి. వీటిలోని విటమిన్ సి.. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. అది చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తుంది. జుట్టుకు కావాల్సిన పోషణ అంది.. బలంగా తయారవుతుంది. ఈ రెండిటినీ కలిపి తినడం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణవ్యవస్థ, కాలేయం ఆరోగ్యానికి ఉసిరి, మిరియాలు రెండూ భరోసా ఇస్తాయి. శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపడంలో సాయపడతాయి. జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి.



# రోజూ అసలు వాకింగ్ ఎంత సేపు చేయాలి..? ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?



పూర్వం ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసేవారు. గంటల తరబడి ఏదో ఒక పనిచేస్తూనే ఉండేవారు. కనుకనే వారు ఎక్కువ కాలం పాటు ఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా జీవించగలిగేవారు. కానీ ప్రస్తుతం అధిక శాతం మంది గంటల తరబడి కూర్చుని పనిచేసే ఉద్యోగాల్లోనే ఉంటున్నారు. శారీరక శ్రమ పూర్తిగా తగ్గింది. చాలా మంది అసలు రోజూ కనీసం వ్యాయామం కూడా చేయడం లేదు. దీని వల్ల అనేక రోగాలు వస్తున్నాయి. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు సరైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో రోజూ వ్యాయామం చేయడం కూడా అంతే అవసరమని వైద్యులు చెబుతున్నారు. రోజూ వ్యాయామం చేయడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు. అయితే రోజూ కఠినమైన వ్యాయామాలను చేయాల్సిన అవసరం లేదు. వాకింగ్ చేసినా చాలు, అనేక లాభాలు కలుగుతాయని వారు సూచిస్తున్నారు. వాకింగ్‌ను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని అంటున్నారు.

## వాకింగ్ వల్ల కలిగే లాభాలు..

వాకింగ్ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడి బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి వాకింగ్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్స్ రాకుండా చూసుకోవచ్చు. కొలెస్ట్రాల్ స్థాయిలు సైతం నియంత్రణలో ఉంటాయి. వాకింగ్ చేయడం వల్ల శరీరం క్యాలరీలను సులభంగా ఖర్చు చేస్తుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. వాకింగ్ వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. వాకింగ్ చేస్తే ఎముకలు, కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శారీరక దృఢత్వం లభిస్తుంది. దేహం దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యానికి కూడా వాకింగ్ మేలు చేస్తుంది. వాకింగ్ వల్ల మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది.

## ఎంత సేపు చేయాలి..?

ఇక వాకింగ్ చేయడం వల్ల లాభాలు కలుగుతాయని అందరికీ తెలుసు. కానీ రోజూ ఎన్ని నిమిషాల పాటు వాకింగ్ చేయాలని చాలా మంది సందేహాలు వ్యక్తం చేస్తుంటారు. ఇందుకు ఫిట్ నెస్ నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారంటే.. అమెరికన్ హార్ట్ అసోసియేషన్, అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ప్రతి మనిషికి వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామం అవసరం. అంటే వారంలో కనీసం 5 రోజుల పాటు రోజుకు 30 నిమిషాల పాటు అయినా సరే వ్యాయామం చేయాల్సి ఉంటుందన్నమాట. దీని వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చు. కనుక వాకింగ్ కూడా ఇలా చేస్తే సరిపోతుంది. రోజుకు 30 నిమిషాల పాటు వాకింగ్ చేయాలి. వారంలో అలా 5 రోజుల పాటు చేస్తే చాలు, దీంతో వారానికి 150 నిమిషాల కోటా పూర్తవుతుంది. ఇలా వాకింగ్ చేస్తున్నా ఆరోగ్యంగా ఉండవచ్చు. అయితే సమయం ఉందని భావించే వారు రోజుకు కనీసం 60 నిమిషాల పాటు వాకింగ్ చేస్తే ఇంకా ఎంతో మేలు జరుగుతుందని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు.

## ఎన్ని క్యాలరీలు ఖర్చవుతాయి..?


ఇక వాకింగ్‌ను మొదలు పెట్టేవారు ముందుగా రోజుకు 10 నిమిషాలపాటు వాకింగ్ చేయాలి. శరీరం అలవాటు పడే కొద్దీ సమయాన్ని పెంచుతూ పోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తుంటే రోజుకు 60 నిమిషాల పాటు వాకింగ్‌ను చాలా సులభంగా చేయవచ్చు. ఒక మోస్తరు వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 200 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. అదే సాధారణ వేగంతో వాకింగ్ చేస్తే గంటకు సుమారుగా 150 క్యాలరీల వరకు ఖర్చు చేయవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో వాకింగ్ చేస్తే ఇంకా ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ విధంగా రోజూ వాకింగ్ చేయడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.

# మీ కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ ఆహారాలను తప్పనిసరిగా తినాల్సిందే..!

మన శరీరంలో ఎప్పటికప్పుడు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను కిడ్నీలు మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోకుండా ఉంటాయి. ఆరోగ్యంగా ఉంటాము. అయితే మనం పాటించే ఆహారపు అలవాట్లు, జీవనశైలి, దీర్ఘకాలిక వ్యాధులు, వాడే మందులు వంటి కారణాల వల్ల మన కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో వ్యర్థాలను కిడ్నీలు సరిగ్గా బయటకు పంపలేకపోతాయి. దీని వల్ల దీర్ఘకాలంలో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి అనేక వ్యాధులను కలగజేస్తాయి. అందువల్ల కిడ్నీలను మనం ఆరోగ్యంగా ఉంచుకోవాలి. కిడ్నీలు ఎప్పటికప్పుడు వ్యర్థాలను బయటకు పంపిస్తూ శుభ్రంగా ఉండాలి. అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కిడ్నీలను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. దీని వల్ల ఇతర వ్యాధులు రాకుండా కూడా అడ్డుకోవచ్చు.

## బీట్ రూట్, నిమ్మరసం..

మనం బీట్‌రూట్‌ను అప్పుడప్పుడు తింటుంటాం. కానీ బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో కచ్చితంగా భాగం చేసుకోవాలి. బీట్ రూట్‌లో పొటాషియం, నైట్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి కిడ్నీలను శుభ్రం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజూ ఒక కప్పు బీట్ రూట్ ముక్కలను తింటుండాలి. లేదా ఒక కప్పు బీట్ రూట్ జ్యూస్‌ను అయినా తాగవచ్చు. దీని వల్ల కిడ్నీల ఆరోగ్యం మెరుగు పడుతుంది. కిడ్నీ వ్యాధులు రాకుండా ఉంటాయి. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి నిమ్మరసం కూడా ఎంతగానో పనిచేస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది కిడ్నీలను శుభ్రం చేస్తుంది. కిడ్నీ స్టోన్లు ఏర్పడకుండా రక్షిస్తుంది. కిడ్నీల పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. అదేవిధంగా అల్లం రసం కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల కిడ్నీలు క్లీన్ అవడమే కాదు, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. బరువు తగ్గేందుకు కూడా అల్లం రసం పనిచేస్తుంది.



## కొబ్బరినీళ్లు, యాపిల్ సైడర్ వెనిగర్..

కొబ్బరినీళ్లను రోజూ తాగడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. దీని వల్ల శిరోజాలు, చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ కిడ్నీలను సురక్షితంగా ఉంచుతాయి. అయితే వీటిని రోజుకు 1 గ్లాస్ కు మించి తాగకూడదు. అలాగే కిడ్నీల ఆరోగ్యానికి యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగుతుంటే కిడ్నీలు క్లీన్ అయి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఇది ఎంతగానో పనిచేస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ స్థాయిలను సైతం అదుపులో ఉంచుతుంది. ఇక కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచేందుకు గాను పలు పండ్లు కూడా సహాయం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, చెర్రీలు, యాపిల్స్, క్రాన్ బెర్రీలు, ద్రాక్ష, పైనాపిల్ వంటి పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

## ఈ ఆహారాలు కూడా అవసరమే..

అరటి పండ్లు, నారింజ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీని వల్ల కిడ్నీలు శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కాలిఫ్లవర్, క్యాబేజీ, ఎరుపు రంగు క్యాప్సికం, ముల్లంగి వంటి కూరగాయలను తింటున్నా కూడా కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. కోడిగుడ్డు తెల్ల సొన, స్కిన్ లెస్ చికెన్, చేపలు, ఆలివ్ ఆయిల్, వెల్లుల్లి, ఉల్లిపాయలు వంటి ఆహారాలను కూడా తీసుకోవచ్చు. అయితే కిడ్నీలు ఎల్లప్పుడూ శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండేందుకు గాను ఆహారంలో ఉప్పు తీసుకోవడం తగ్గించాలి. సోడియం తక్కువగా ఉండే ఆహారాలను తినాలి. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఆకుకూరలు, కూరగాయలను, పండ్లను తినేందుకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలి. అలాగే రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాలి. ఇలా ఆహారపు అలవాట్లను పాటిస్తుంటే కిడ్నీలు శుభ్రంగా ఆరోగ్యంగా ఉంటాయి.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లి.. సచిన్ వరల్డ్ రికార్డు బ్రేక్

ఆస్ట్రేలియాతో వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌటైన టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి.. సిడ్నీ వన్డేలో అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చాడు. ఆదివారం జరిగిన మూడో వన్డేలో కోహ్లి మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడాడు. 237 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో విరాట్ అజేయ హాఫ్ సెంచరీతో సత్తాచాటాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ అభిమానులను కోహ్లి అలరించాడు. స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మతో కలిసి భారత్‌ను విజయతీరాలకు చేర్చాడు. 81 బంతులు ఎదుర్కొన్న కోహ్లి.. 7 ఫోర్ల సాయంతో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు రోహిత్ శర్మ ((125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 121) శతక్కొట్టాడు. వీరిద్దరి అద్భుత ఇన్నింగ్స్‌ల ఫలితంగా లక్ష్యాన్ని భారత్ కేవలం? ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 38.3 ఓవర్లలోనే ఛేధించింది. కాగా ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో మెరిసిన కోహ్లి పలు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు.




## సచిన్ వరల్డ్ రికార్డు బ్రేక్..

అంతర్జాతీయ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లి చరిత్ర సృష్టించాడు. కోహ్లి ఇప్పటివరకు వన్డే, టీ20లు కలిపి 18437 పరుగులు చేశాడు. ఇంతకుముందు ఈ రి?కార్డు టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉండేది. సచిన్ రెండు వైట్ బాల్ ఫార్మాట్‌లు కలిపి 18436 పరుగులు చేశాడు. తాజా మ్యాచ్‌తో సచిన్ ఆల్‌టైమ్ రికార్డును కింగ్ బ్రేక్ చేశాడు. అయితే సచిన్ తన కెరీర్‌లో భారత్ తరపున కేవలం? ఒక్క టీ20 మ్యాచ్ మాత్రమే ఆడాడు. అదేవిధంగా అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఛేజింగ్‌లో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన ప్లేయర్‌గా సచిన్ రి?కార్డును కోహ్లి సమం చేశాడు. సచిన్ తన కెరీర్‌లో వన్డే రన్ చేజ్‌లో 70 హాఫ్ సెంచరీలు చేయగా.. కోహ్లి కూడా సరిగ్గా 70 అర్ధ శతకాలు సాధించాడు. మరో హాఫ్ సెంచరీ చేస్తే సచిన్‌ను విరాట్ అధిగమిస్తాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు సాధించిన రెండో క్రికెటర్‌గా కుమర సంగక్కర రికార్డును విరాట్ బ్రేక్ చేశాడు. సంగక్కర 380 ఇన్నింగ్స్‌లలో14234 పరుగులు చేయగా.. కోహ్లి కోహ్లి ఇప్పటివరకు 293లి ఇన్నింగ్స్‌లో 14255 రన్స్ సాధించాడు. ఈ జాబితాలో సచిన్(18426 పరుగులు) అగ్రస్దానంలో కొనసాగుతున్నాడు.

# శరీరంలో రక్త సరఫరా సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు ఇవే.. ఈ ఆహారాలను తినాలి..!



మన శరీరంలో అన్ని భాగాలకు, కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా రవాణా అయ్యేందుకు గాను రక్త సరఫరా వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉంటేనే అన్ని భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ లభిస్తాయి. దీంతో మనం ఆరోగ్యంగా ఉంటాం. అయితే కొన్ని రకాల కారణాల వల్ల కొందరిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో పలు వ్యాధులు వస్తుంటాయి. పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ అనే వ్యాధి ఉన్నవారిలో, డయాబెటిస్ ఉన్నా, అధికంగా బరువు ఉన్నవారిలో, పొగ తాగేవారిలో, డీప్ వీన్ త్రాంబోసిస్ (డీవీటీ) అనే సమస్య ఉన్నవారిలో, క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ (సీవీఐ) అనే సమస్య ఉన్నవారిలో రక్త సరఫరా సరిగ్గా ఉండదు. అలాగే నిత్యం గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేసేవారు, బీపీ, కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారిలో కూడా రక్త సరఫరా సక్రమంగా ఉండదు.

## రక్త సరిగ్గా లేకపోతే కనిపించే లక్షణాలు..

రక్త సరఫరా సరిగ్గా లేకపోతే మన శరీరం పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. చేతులు, పాదాల్లో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది. కొన్ని సార్లు ఆయా భాగాల్లో సూదులతో గుచ్చినట్లు కూడా అనిపిస్తుంది. పాదాలు, మడమలు వాపులకు గురవుతాయి. వేలితో నొక్కితే సొట్ట పడుతుంది. తరచూ కండరాల నొప్పులు ఉంటాయి. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు తరచూ పట్టుకుపోతుంటాయి. రక్త సరఫరా సక్రమంగా లేనివారి శరీరం మొత్తం పాలిపోయినట్లు కనిపిస్తుంది. కళ ఉండదు. గాయాలు, పుండ్లు నెమ్మదిగా మానుతాయి. తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. జుట్టు రాలిపోతుంది. కాళ్లు, చేతులపై ఉండే వెంట్రుకలు కూడా బాగా రాలిపోతుంటాయి. ఇవన్నీ శరీరంలో రక్త సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలియజేసే లక్షణాలు.

## ప్రాణాంతకం కావచ్చు..

శరీరంలో రక్త సరఫరా సక్రమంగా సరిగ్గా ఉండకపోతే దీర్ఘకాలంలో పలు అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రక్త నాళాల్లో బ్లడ్ క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల హార్ట్ ఎటాక్ వస్తుంది. సాధారణంగా దీన్ని కనిపెట్టలేరు. కానీ పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. రక్త సరఫరా సక్రమంగా లేని వారికి డాక్టర్లు మందులను సూచిస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. నిద్రపోవాలి. రోజుకు తగినంత మోతాదులో నీళ్లను కూడా తాగాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. దీని వల్ల ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

## ఈ ఆహారాలను తినాలి..

రక్త సరఫరా సక్రమంగా లేని వారు కచ్చితమైన డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. దీంతో ప్రాణాంతక పరిస్థితులు రాకుండా నివారించవచ్చు. ముఖ్యంగా బీట్ రూట్, పాలకూర, చేపలు, వాల్ నట్స్, అవిసె గింజలు వంటి ఆహారాలను తింటుండాలి. వీటిల్లో అనేక సమ్మేళనాలతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. అలాగే ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండే స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, రాస్ప్ బెర్రీలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. సిట్రస్ జాతికి చెందిన నిమ్మ, నారింజ వంటి పండ్లు కూడా మేలు చేస్తాయి. డార్క్ చాక్లెట్, వెల్లుల్లి, క్యాప్సికం, పసుపు వంటి ఆహారాలను తింటున్నా కూడా సమస్య తగ్గుతుంది. ఇలా రక్త సరఫరాను మెరుగు పరుచుకుని గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# ఏయే రకాల కూరగాయల జ్యూస్‌లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసా..?

మనం రోజూ వారి ఆహారంలో భాగంగా అనేక రకాల కూరగాయలను లేదా ఆకుకూరలను కూరలుగా చేసుకుని తింటుంటాం. ఇందులో భాగంగానే అనేక రకాల కూరగాయలు మనకు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా తమకు నచ్చిన లేదా అందుబాటులో ఉన్న కూరగాయలు లేదా ఆకుకూరలనే తరచూ తింటుంటారు. అయితే కూరగాయలను పచ్చిగా కూడా తినవచ్చు. కూరగా చేసి తినడం కన్నా కొన్ని రకాల కూరగాయలను పచ్చిగా తింటేనే మనకు ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి. అయితే కూరగాయలను నేరుగా అలా పచ్చిగానే తినేకంటే వాటిని జ్యూస్‌లా తయారుచేసి తాగితే ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కూరగాయలను పచ్చిగా తినడం కొందరికి కష్టమవుతుంది. అలాంటి వారు వాటితో జ్యూస్ తయారు చేస్తే చాలా సులభంగా తాగవచ్చు. ఇక ఒక్కో రకమైన కూరగాయల జ్యూస్‌ను తాగడం వల్ల మనకు భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

## టమాటాలు, క్యారెట్లు..

మనకు సంవత్సరం పొడవునా అందుబాటులో ఉండే కూరగాయల్లో టమాటాలు ఒకటి. టమాటాలను నేరుగా అలాగే పచ్చిగా తినవచ్చు. కానీ జ్యూస్ చేసుకుని తాగితే ఎంతో రుచిగా ఉంటుంది. రోజూ చాలా సులభంగా తాగవచ్చు. టమాటా జ్యూస్‌ను రోజూ తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరానికి ఐరన్ లభిస్తుంది. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. టమాటాల్లో ఉండే విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. టమాటా జ్యూస్‌ను తాగడం వల్ల శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. షుగర్, కొలెస్ట్రాల్, బీ పీ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే క్యారెట్ జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఈ జ్యూస్ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. అధిక బరువు సులభంగా తగ్గవచ్చు. జీర్ణ సమస్యలు ఉండవు. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది.

## పాలకూర, క్యాబేజీ..

పాలకూర జ్యూస్‌ను రోజూ తాగడం వల్ల రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. హైబీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజూ తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. దీని వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఎముకలకు బలం లభిస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది.



అలాగే రక్తహీనత తగ్గుతుంది. అలాగే రోజూ క్యాబేజీ జ్యూస్‌ను కూడా సేవించవచ్చు. దీని వల్ల మన శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె పోటు, క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. చర్మం సురక్షితంగా ఉంటుంది. అధిక బరువు సులభంగా తగ్గుతారు. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.

## కొత్తిమీర, బీట్ రూట్..

చిలగడ దుంపలను రోజూ నేరుగా తినవచ్చు. జ్యూస్‌గా తయారు చేసి కూడా తాగవచ్చు. ఈ జ్యూస్‌ను తాగితే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. అధిక బరువును తగ్గించుకోవచ్చు. కంటి చూపు మెరుగు పడుతుంది. బీపీ, కొలెస్ట్రాల్, షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. జీర్ణ శక్తి మెరుగు పడుతుంది. అల్సర్లు ఉన్నవారికి ఔషధంగా పనిచేస్తుంది. అలాగే రోజూ కొత్తిమీర జ్యూస్‌ను కూడా తాగవచ్చు. ఇది రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ కణాలు వృద్ధి చెందకుండా చేస్తుంది. గుండె సురక్షితంగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. అలాగే బీట్ రూట్ జ్యూస్‌ను కూడా రోజూ సేవిస్తుండవచ్చు. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఇలా ఆయా రకాల కూరగాయల జ్యూస్‌లను రోజూ తాగుతుంటే భిన్న రకాల లాభాలను పొందవచ్చు. అయితే రోజూ ఏదైనా ఒక జ్యూస్‌ను మాత్రమే తాగాలి. ఉదయం పరగడుపున తాగితే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఒక కప్పు మోతాదులో ఏ జ్యూస్‌ను అయినా సరే తాగవచ్చు.



Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed at RADHIKA OFFCE PRINTERS.Near D.No. 14-784, RAJ TOWERS, KAMALANAGAR, ANANTAPUR.A.P. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343. CELL:9494741301.